బాధిత కుటుంబానికి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, ఏప్రిల్ 20: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని ఎదిరకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బెండూరి మురళీధర్‌గౌడ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శనివారం మురళీధర్‌గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

సన్నాహక సమావేశానికి తరలిరండి

• మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల మండలం రాచాలలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాయకులు

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం నిర్వహించే సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన శనివారం మాట్లాడుతూ అడ్డాకుల, మూసాపేట మండలాలకు సంబంధించి పార్టీ సభ్యులతో అడ్డాకుల మండల కేంద్రం కాటవరం స్టేజీ ఎదురుగా ఉన్న మాతృశ్రీ పాఠశాలలో సన్నాహక సమావేశం ఉంటుందని, సమావేశానికి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డితో పాటు, మాజీ మంత్రులు, పలువురు ముఖ్యనేతలు హాజరవుతారని తెలిపారు. రెండు మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

కార్యకర్తల సమావేశం..

అడ్డాకుల మండలంలోని గుడిబండ, రాచాల, శాఖాపూర్ పొన్నకల్ తదితర గ్రామాల్లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మద్దూరి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అడ్డాకులలో సాయంత్రం 3:30 గంటలకు నిర్వహించే సన్నాహక సమావేశానికి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, సర్పంచుల సం ఘం మండలాధ్యక్షుడు జయన్నగౌడ్, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చక్రపాణిరెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ కమిటీ అధ్యక్షుడు ఎలుసరి బాలరాజు, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాలవర్షం.. ఆగమాగం

దేవరకద్ర/ధన్వాడ,/మరికల్, ఏప్రిల్ 20 : అన్నదాతలు ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాలవర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులకు మా మిడి కాయలు నేల రాలగా, పలుచోట్ల విద్యుత్ స్తం భాలు పడిపోయాయి. దేవరకద్ర మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో అకాల వర్షానికి అన్నదాతలకు నష్టం వాటిల్లింది. పెద్దరాజమూర్‌లో వరి నెలకొరిగింది. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో విక్రయించేందుకు రైతులు తీసుకొవచ్చిన ధాన్యం తడిసిపోయింది. మార్కెట్ దాదాపు 500 వందల ధాన్యం బస్తాలు తడిసినట్లు అధికారులు తెలిపారు. అలాగే ధన్వాడ మండలం గోటూరు, కొంగ్రోనిపల్లి, మరికల్ మండ లం పూసల్‌పాడు గ్రామాల్లో చేతికొచ్చిన వరిపంట నేలకొరిగింది. మామిడి, బొప్పాయి నేలరాలి రైతులు నష్టపోయారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం చుట్టూ చేరిన వాననీరు

దేవరకద్ర : పెద్దరాజమూర్‌లో నేలకొరిగిన వరిపంట

చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు

• నగదు, మద్యం పట్టివేత

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శనివారం జిలాల్‌పూర్ చెక్‌పోస్టు వద్ద కర్నాటక నుంచి నారాయణ పేటకు వస్తున్న జగలింగం నుంచి రూ.57 వేలు, కాశీం నుంచి రూ. 50వేలు నగదును పట్టుకొని గ్రివెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే అక్రమంగా మద్యం తరలిస్తున్న చిన్న జట్రం గ్రామానికి చెందిన వెంకటేశ్, సుభాష్ రోడ్ కు చెందిన సురేశ్‌గౌడ్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేరస్తులకు శిక్ష పడడంలో వారి పాత్ర కీలకం

• పేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, ఏప్రిల్ 20: నేరస్తులకు శిక్ష పడటంలో కోర్టు డ్యూటీ పోలీసుల పాత్ర కీలకమని, నేరానికి పాల్పడితే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలని పేట ఎస్పీ యోగేష్‌గౌతమ్ అన్నారు. శనివారం కోర్టుడ్యూటీ అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నర్వ పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్య కేసులో నేరస్తులకు యావజ్జీవ శిక్ష పడటంలో భాగా పనిచేసిన పోలీస్ అధికారులు, కోర్టుడ్యూటీ సిబ్బంది, పీపీలను ఎస్పీ అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులకు శిక్ష పడటం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మహేశ్, ఐటీకోర్ ఎస్సై సునీత, కోర్టుడ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

మక్తల్ టౌన్, ఏప్రిల్ 20: అక్రమంగా నిల్వచేసిన మద్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూత్పూర్‌కు చెందిన చెన్నయ్య గౌడ్ తన ఇంట్లో అక్రమంగా మద్యం నిలువ చేశాడనే సమాచారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రూ. 76,160 విలువగల 43.75 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. చెన్నయ్యగౌడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రేవంత్.. నీచ సంస్కృతి మానుకో

• అడ్డంగా దొరికిన దొంగవు నీవు
• బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 20: మహిళ అని చూడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి నీచ సంస్కృతి మానుకోవాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగవు నువ్వు నాభాగోతం చెప్తానంటవా.. పాలమూరు తెలంగాణ చౌరస్తాకురా నీ భాగోతం ఏంటో నేను చెబుతాన ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. డీకే సత్యారెడ్డి, చిట్టెం నర్సిరెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు నీకులేదన్నారు. మహిళ అని చూడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నావ్ నీతల్లి, చెల్లి, నీ కూతురుని అడుగు మహిళ అంటే ఎంటో చెబుతారన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ప్రజల మన్ననలు పొందుతుంటే చూసి ఓర్వలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతూ తన మనోధైర్యాని దెబ్బతీయాలని చూస్తే ఉరుకునేది లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల కోడ్ వచ్చాక ఇప్పటికే పాలమూరు జిల్లాలోనే ఐదుసార్లు పర్యటించారన్నారు. ఈ ప్రాంతవాసినని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉండి ఇక్కడి ప్రజలకు ఏమి చేశావో చెప్పాలన్నారు. ఆగస్టులోగా రూ. 2లక్షల రైతు రుణమాఫీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ అమలు చేయక పోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. తనను గెలిపిస్తే కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తెచ్చి పాలమూరును అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాయకులు అనంత్‌రెడ్డి, కౌన్సిలర్లు అంజయ్య, రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ యాదయ్య పాల్గొన్నారు.

23న కవి సమ్మేళనం

పాలమూరు, ఏప్రిల్ 20: ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23న తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు అధ్య క్ష, కార్యదర్శులు మహమ్మద్ ఖాజామైనొద్దీన్, కొప్పుల యాదయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనం జిల్లా కేం ద్రంలోని మెట్టుగడ్డ లుంబిని పాఠశాలలో మంగళవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సాహితీ అధ్యక్షుడు వల్లభాపురం జనార్దన్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యవక్తగా పీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నాగం కుమారస్వామి, ఆత్మీయ అతిథిగా లక్ష్మణ్‌గౌడ్, పద్మావతి, అబ్దుల్‌ఖాదర్ పాల్గొంటారన్నారు. ఈ సమ్మేళనానికి కవులు, కవయిత్రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.59 of 2023
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
D. Thirupathi Reddy and others ... Opponents
NOTICE
To
1) D. Thirupathi Reddy S/o D. Ram Reddy, aged 42 years, Occ: Thirumala Tyre Point, M.R.F Show Room, at Marikal (V&M), Narayanapet (D), R/o H.No.1-75, Appanpally (V), Marikal (M), Narayanpet (M&D).
2) G. Raghavendra S/o G. Lakshmaiah, aged 40 years, Occ: Pro. Sri Venkateshwara Borewells at Marikal (V&M), Narayanapet (D), R/o H.No. 8-65, Marikal (V&M), Narayanapet (M&D).
3) P. Ravinder Reddy, S/o P. Chinna Reddy, aged 52 years, Occ: S.V.S Auto Mobile at Mahabubnagar, R/o H.No.2-1-819, Old Power Hose Road, Mahabubnagar Town & Dist.
4) G. Bugga Reddy S/o G. Papi Reddy, aged 48 years, Occ: Pro. M/s Laxmi Venkateshwara Steel & Cement at Marikal (V&M), Narayanapet (D), R/o H.No.1-39, Venkatreddy pally (V), Gandeed (M), Mahabubnagar (D). Opponents
Claim for Recovery of Rs.3,31,985/- (Rupees Three Lakhs Thirty One Thousand Nine Hundred Eighty Five Only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-04-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

సీనియర్ సిటిజన్స్ ఓటింగ్‌పై అవగాహన కల్పించాలి

• స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్

మాట్లాడుతున్న అధికారి శ్రీధర్‌సుమన్

పాలమూరు, ఏప్రిల్ 20: ఓటింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ సీనియర్ సిటిజన్స్‌కు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రత్యేక నోడల్ అధికారిణి జరీనాబేగం అధ్యక్షతన శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో స్వీప్ ఓటింగ్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఓటరు చైతన్యం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడ్తున్న పలు కార్యక్రమాలపై సీనియర్ సిటిజన్స్ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా 85 సంవత్సరాలు దాటిన వారు ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఫారం 12 డీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్, ర్యాంప్ సౌకర్యం ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల పర్వం.. దేశానికే గర్వం అనే నినాదంతో ఓటర్లందరూ ఓటింగ్‌లో పాల్గొనేలా చైతన్యం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసీల్దార్ అనిల్, నోడల్ సిబ్బంది వెంకటేశం, మాసూంబాబా, సాధిక్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

• బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక

రాజాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపూర్, ఏప్రిల్ 20: జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలను మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ప్రణీల్‌చందర్, అభిమన్యురెడ్డి,శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బాలానగర్ మండల కేంద్రంలో భూమి కొనుగోలు చేసిన బీఆర్ఎస్ నాయకులపై అనుచిత రీతిలో ప్రవర్తించడం విడ్డురంగా ఉందన్నారు. 118 సర్వే నెంబర్‌లోని అసైన్డ్ భూమి 1958 యాక్టు ప్రకారం సాగు చేస్తున్న యాజమానికి పట్టా అయ్యిందని తెలిపారు. ఆ భూమిపై, రెవెన్యూ అధికారులు, ఆర్డీవో ఎన్‌వోసీ ఇచ్చారని తెలిపారు. ఈ భూమిపై ఇరిగేషన్ అధికారుల సంబంధిత అధికారులు క్లియరెన్స్ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యేకు అధికారులపై నమ్మకం లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై ఒత్తిడి తెచ్చేందుకే ఎమ్మెల్యే అధికారులపై, మాపై తప్పు డు అరోపణలు చేస్తున్నరన్నారు. చట్టాలు, కోర్టులపైతమకు పూర్తి నమ్మకం ఉందని కోర్టు ద్వారానే మా నిజతీని నిరుపించుకుంటామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల కోసమే ఎమ్మెల్యే రియల్‌ఎస్టేట్ వ్యాపారులపై పడ్డారన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో పేదలు వ్యాపారాలు చేసుకోవాద్దా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, ప్రశాంత్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, అజీం, కృష్ణయ్య, రామకృష్ణాగౌడ్, యాదగిరి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని సన్మానించిన ఆర్యవైశ్య నాయకులు

కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పూజలు

నవాబ్‌పేట, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శనివారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ముందుగా ఎంపీ కన్యకా పరమేశ్వరీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్‌రెడ్డికే తమ మద్దతు అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రేమ్ సుధాకర్, అశోక్, బచ్చు బాలరాజు, నర్సింహులు, బచ్చు రామకృష్ణ, వేణునాథం తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద నిఘా ఏర్పాటు చేయాలి

• అదనపు కలెక్టర్ మోహన్‌రావు

నవాబ్‌పేట, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు సిబ్బందికి సూచించారు. మండలంలోని కొల్లూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. తనిఖీల్లో డబ్బు, మద్యం పట్టుబడితే వెంటనే తమకు సమాచారమివ్వాలన్నారు. అనంతరం కొల్లూరులో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట జడ్చర్ల డీటీసీ డీఎస్పీ నర్సింహులు, తాసీల్దార్ నాన్యనాయక్ ఉన్నారు.

సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

• అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ టౌన్, ఏప్రిల్ 20: వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులకు సూచించా రు. శనివారం ఆయన మక్తల్ మండలం టేకులపల్లి, కచ్‌వర్ గ్రామాల్లో పర్యటించి తాగునీటి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఎండతీవ్రత ఎక్కువగా ఉ న్నందువల్ల గ్రామాల్లో తాగునీటి స మస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. తాగునీటికి కావల్సిన అవసరాలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే నెలలో ఎండలు అధికంగా ఉంటాయని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుం డా చేపట్టాల్సిన బాధ్యత నీటి సరఫరా అధికారులదేనన్నారు. టేకులపల్లి గ్రామంలో నూతనంగా వేసిన బోరును పరిశీలించి నీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్య త సంబంధిత పంచాయతీ కార్యదర్శులదేన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్య రాకుం డా చర్యలు చేపడతానన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క రైతులకు క్షమాపణ చెప్పాలి

ధన్వాడ, ఏప్రిల్ 20: రుణమాఫీ విషయంలో ఇచ్చిన మాట తప్పిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల నాయకులు కొండారెడ్డి, గౌనిశ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పట్టివరకు చేయలేదన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, రూ.4వేల పింఛన్‌ను ఇస్తామని అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారన్నారు. వెంటనే నిరుద్యోగులకు, పింఛన్‌దారులకు, రైతులకు క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

విద్యా వలంటీర్‌కు గౌరవ వేతనం అందజేత

విద్యావలంటీర్‌కు నగదు అందజేస్తున్న నాయకులు

నర్వ, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న విద్యా వలంటీర్ రాజేశ్వరికి ఇచ్చిన మాట ప్రకారం బీఆర్ఎస్ మండల నాయకుడు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు దండు అయ్యన్న శనివారం రూ.15 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఆటంకాలు రాకుడాదని వలంటీర్‌ను నియమించుకుంటే వేతనం ఇస్తానని హెచ్ఎం రాజేశ్‌కు హామీ ఇచ్చినట్లు తెలిపార. విద్యా కమిటీ చైర్మన్ రఫీ చొరవతో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కృష్ణ, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పార్టీ నాయకులకు సూచించారు. శనివారం మండలంలోని ఐనాపూర్, సుకూర్ లింగంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీహరి, కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి కొత్తకోట సిద్ధార్థ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వివిధ పార్టీలకు చెందినవారు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పెద్దల సమక్షంలో ప్రేమపెళ్లి

మిడ్జిల్, ఏప్రిల్ 20: ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోడానికి అబ్బాయి నిరాకరించడంతో పెద్దల సమక్షంలో పెళ్లి జరిగిన ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. కటుంబ సభ్యుల వివరాల ప్రకారం బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్‌కు చెందిన రాము, మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లికి చెందిన విజయ ఆరు నెలలుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకోవాలని అమ్మాయి కోరగా అబ్బాయి నిరాకరించాడు. దీంతో ప్రేమించి మోసం చేశారని పోలీస్ స్టేషన్‌లో ఫి ర్యాదు చేశారు. దీంతో శనివారం పోలీసులు అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్లికి ఒప్పించారు. అనంతరం వేంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులు, పెద్దల సమక్షంలో పెళ్లి చేసినట్లు తెలిపారు.

ఎంవీఎస్‌లో మెగా జాబ్ మేళా

పాలమూరు, ఏప్రిల్ 20: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. మేళాలో ప్రముఖ కంపెనీలైన టీంలీజ్, కల్కిహెచ్ఆర్ సొల్యుషన్స్, టాటా స్టైవ్, జియో, ఈఎంఆర్ఐ, రామ్‌గ్రూప్, ఎయిర్‌టెల్ తదితర కంపెనీలు ఉద్యోగుల ఎంపికలు నిర్వహించాయి.

మహిళా ఉపాధ్యాయులకు వైద్యపరీక్షలు

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 20 : జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఆరోగ్యపరంగా సేవలందించాలన్న లక్ష్యంతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం జడ్చర్లలోని సత్యసాయి మందిరంలో పిల్లలమర్రి జిల్లా సైన్స్‌ఫోరం, సత్యసాయి సేవాసమితి, ఎంఎన్‌జే దవాఖాన సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు.

క్రీడలతో మానసికోల్లాసం



పోటీల్లో పాల్గొన్న బాలికల జట్లు

మరికల్, ఏప్రిల్ 20: క్రీడలతో స్నేహసంబంధాలు పెంపొందడంతో పాటు మానసికోల్లాసం కల్గుతుందని బీఆర్ఎస్ నాయకులు హన్మిరెడ్డి, సంపత్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ మండల కేంద్రంలో బాల, బాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలికల విభాగం పోటీలు శనివారం ముగుస్తాయని, బాలుర విభాగం పోటలు ఆదివారం ప్రారంభమౌతాయని నిర్వహకులు తెలిపారు. కార్యాక్రమంలో ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నవీరయ్య, నర్సింహులు, యువరాజ్, యువకమండలి అధ్యక్షుడు రవికిరణ్, సుధాకర్‌గౌడ్, విష్ణుకాంత్‌రెడ్డి, తిరుపతయ్య, నిర్వహకులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

దేవరకద్ర, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం డీఆర్డీఏ పీడీ నర్సింహులు పరిశీలించారు. మౌలిక వసతుల ఏర్పాట్లు, ఓటర్లు, ఇతర వివరాలను ఎంపీడీవో శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు.

వ్యక్తి పై దాడి : కేసు నమోదు

మద్దూర (కొత్తపల్లి), ఏప్రిల్ 20: అకారణంగా ఓ వ్యక్తి పై దాడి చేసిన ఘటన కొత్తపల్లి మండలంలో చేటు చేసుకున్నది. కొత్తపల్లి మండల నందిగామకు చెందిన పెద్దింటి రాజప్ప శుక్రవారం రాత్రి గ్రామంలోని ఓ కిరాణ షాపు దగ్గరఉండగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు ఆకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. శనివారం బాధితుడు రాజప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రామ్‌లాల్ తెలిపారు.

ఏమార్చి డబ్బులతో ఉడాయింపు

• సినీఫక్కీలో సెల్‌ఫోన్‌తో పాటు రూ.77వేలు చోరీ
• కందూరు ఎస్‌బీఐ వద్ద ఘటన

కందూరు ఎస్‌బీఐ ఎదుట మోటర్ సైకిల్‌పై హెల్మెట్‌తో దుండగుడు

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 20: బ్యాంకులో తీసుకున్న రుణం తిరిగి చెల్లించేందుకు బ్యాంకుకు వచ్చిన వ్యక్తి నుంచి ఓ దుండగుడు సెల్‌ఫోన్‌తో పాటు రూ.77వేలు అపహరించాడు. ఈ ఘటన కందూరు ఎస్‌బీఐ వద్ద శనివారం చోటు చేసుకున్నది. బాధితుడు తెలిపిన వివరాలు.. కందూరు గ్రామానికి చెందిన ముచ్చెర్ల కృష్ణయ్య యాదవ్ కందూరు ఎస్‌బీఐలో గతంలో గోల్డ్‌లోన్ తీసుకున్నాడు. తిరిగి చెల్లించేందుకు శనివారం ఉదయం రూ.80వేలతో బ్యాంకుకు వచ్చాడు. తాను తీసుకున్న లోన్‌కు మిత్తి ఎంతవుతుందని బ్యాంకు బయట ఉన్న వారిని అడిగాడు. పక్కనే హెల్మెట్ పెట్టుకుని ఉన్న ఓ వ్యక్తి కలుగజేసుకుని ఆ పక్కనే కూర్చోబెట్టుకుని మాట్లాడారు. నీవు ఇప్పుడు కట్టాలంటే మిత్తి ఎక్కువ అవుతుంది. బ్యాంకు పెద్ద సారు కందూరుకే వచ్చిండు. ఆయనకు రూ.3వేలు ఇచ్చి, తీసుకున్న లోన్ కడితే సరిపోతుందని చెప్పాడు. సారు టెంపుల్ వద్ద ఉన్నాడు కలుద్దాం పదా అని చెప్పడంతో అతన్ని నమ్మిన కృష్ణయ్య వెంటనే అతని బైక్ ఎక్కాడు. ఆలయానికి దూరంగా కారు ఆగడంతో అందులో సారు ఉన్నాడని ఆలయం వద్దే బైక్ ఆపిన దుండగుడు, అక్కడికి వెళ్లి రూ.3వేలు ఇచ్చి రావాలని, నీ ఫోన్ ఇస్తే సారుతో మాట్లాడుతా అంటూ ఫోన్ తీసుకున్నాడు. అలాగే మొత్తం డబ్బుతో ఆయనకు కనిపించవద్దు నా వద్ద ఉండనీ అని నగదు మొత్తం తీసుకున్నాడు. అతడు చెప్పినట్లే విన్న కృష్ణయ్య కారు వద్దకు వెళ్లడంతో అందులో ఎవరూ కనిపించలేదు. వెనక్కి తిరిగి చూస్తే తనను తీసుకువచ్చిన వ్యక్తి బైక్ అప్పటికే అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో స్థానికులకు చెప్పి, ఎంత వెతికినా ఉపయోగం లేకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలకు చెప్పాడు. వారు సీసీ కెమెరా పుటేజ్‌లో చెక్ చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల వ్యక్తిని గుర్తించలేకపోయారు. అలాగే బండికి నంబర్ కూడా లేనట్లు గుర్తించారు. ఈ విషయంపై అడ్డాకుల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కృష్ణయ్య కుమారుడు రమేశ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340525

LAND FOR SALE
★మహబూబ్‌నగర్ నాగర్ కర్నూర్ వనపర్తి కొల్లాపూర్ ఏరియాలో భూములు కొనబడును అమ్మబడును. ఫోన్: 8977221649.
NT-311897

WANTED TEACHERS
★RBVRR Reddy Model High School (English Medium), NH-44, Williamkonda, Kothakota (Mdl), Wanaparthy Dist., requires Qualified and Experienced Teachers for all subjects for classes 5th to 10th. Boarding & Lodging provided. Mail your Resume to : rbvrrmhs1995@gmail.com contact No. 7032039346
NT-311989

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.